18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 4 మార్చి 2025 | పేజీలు 9

## వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల వసంతోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా సోమవారంఉదయం వసంతం మండపం వద్ద శ్రీకాళహస్తీశ్వరస్వామి, జ్ఞానప్రసన్నాంబిక ఉత్సవ మూర్తులకు వసంతలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు. అర్చకులు కలశ స్థాపన. గణపతి పూజ. పుణ్యా వచనం కలశానికి పుష్పాలతో పూజలు చేసి స్వామి అమ్మవార్లకు

మిగతా 8లో

### పీజీఆర్ఎస్‌కు వచ్చిన ఫిర్యాదులను

# సత్వరమే పరిష్కరించండి

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డీఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టరులు అనుపమ, విజయ లక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను



వివరించాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్‌డిఓలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వైద్యారోగ్యశాఖలో

### గ్రూపు కో లీడర్

# గ్రూపు రాజకీయాలు



**గతంలో ఓ ఉన్నతాధికారికి చెంచాలుగా పనిచేసిన గ్రూప్ లీడర్లు**

**ఫేక్ మీడియా అండతో అధికారులను భయపడిస్తున్న వైనం**

**చిత్తూర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందించే ప్రధాన శాఖగా ఉన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో గ్రూపు రాజకీయాలు చోటు చేసుకుంటున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కొంత మంది గుమస్తా స్థాయి సూపర్నెంట్ స్థాయి సిబ్బంది గ్రూపులుగా ఏర్పడి ప్రతి గ్రూపుకు ఒక లీడర్ పేరుతో చలామణి అవుతూ నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న సాటి ఉద్యోగులను ఆవేదనలకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా గతంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పని చేసిన ఓ ఉన్నతాధికారి కి ఈ గ్రూపు లీడర్లు చెంచాలుగా పనిచేసే అనధికారకంగా అక్రమార్గంలో వివిధ రకాల పోస్టింగ్‌ల పేర్లతో ఆయనకు కోట్ల రూపాయల అనధికార ఆదాయాన్ని సమకూర్చి పెట్టినట్లు కూడా ఆరోపణలు సైతం వినిపించాయి. గత ప్రభుత్వ హయాంలో ఆ ఉన్నత అధికారి ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది అతనికి సహకరించిన ఈ గ్రూపు లీడర్లకు ఆ అధికారి అనధికారికంగా సంపాదించిన దానిలో కొంత వాటా ఇవ్వడంతో వారి ఆటలు అప్పట్లో జోరు జరిగాయి. ఈ గ్రూపు రాజకీయాలకు పాల్పడుతున్న ఈ గ్రూపు లీడర్ల అనుమతి లేనిదే అప్పటి అధికారి ఏ పనులు చేసి పెట్టేవారు

మిగతా 2లో

### సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారాన్ని కోరితే

# బెదిరింపా ?

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ప్రకారం సమాచారాన్ని కోరినందుకు సకాలంలో సమాచారాన్ని అందివ్వకపోగా పెద్దపంజాణి మండల సూర్య పత్రిక విలేఖరిపై మండల విద్యాశాఖ అధికారులు ఎదురు దాడికి దిగి బెదిరింపులకు బరితెగించారు. ఎంఈఓలను చులకన చేసి వార్తలు రాయడం అనేది అవాస్తవం. ఎంఈఓలు చెప్పినట్లు వారికి అనుకూలంగా వార్తలు రాయకపోవడంతో పత్రిక



విలేకరిని మండల విద్యాశాఖ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. సమాచారం హక్కు చట్టప్రకారం సమాచారాన్ని రిజిస్టర్ పోస్టులో పంపించేశానని అది చేరిందో లేదో మాకు తెలియదని బుకాయించి వాట్సాప్ గ్రూపులలో విలేకరి బెదిరిస్తున్నాడనే అసత్యాన్ని ప్రచారం చేస్తున్నారు. చట్ట ప్రకారం పత్రికావిలేకరులను బెదిరించడం, దూషించడం వంటివి తీవ్రమైన నేరాలనే విషయం పెద్దపంజాణి మండల విద్యాశాఖాధికారులకు తెలియకపోవడం సిగ్గుచేటు. విలేకరికి రిజిస్టర్ పోస్ట్

మిగతా 2లో

### ప్రజా ఫిర్యాదుల పరిష్కారం

# ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

**ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశించారు. సోమవారం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పీ, చిత్తూరు డీఎస్పీ టి.సాయినాథ్‌ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమన్నారు.





**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ : 6.23 (మంగళవారం)

సెహరి : 5.11 (బుధవారం)

## సత్తా చాటిన ఎన్‌బికేఆర్ఐఎస్‌టి క్రీడాకారులు

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని ఎన్.బి.కే.ఆర్.ఐ.ఎస్.టి. ఇంజనీరింగ్ కళాశాల క్రీడకారులు ఫిబ్రవరి 28 నుంచి మర్చి1వ తేది వరకు నారాయణ ఇంజనీరింగ్ కాలేజి నెల్లూరులో జరిగిన జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని, విజయంసాధించారని కళాశాల వ్యాయమ విద్యావిభాగ అధిపతి మల్లికార్జున రెడ్డి తెలిపారు. కబడ్డీ, టేబుల్– టెన్నిస్ (పురుషుల విభాగం) ఏ.చందు, ప్రధమ స్థానం, టేబుల్ – టెన్నిస్ (మహిళల విభాగం) యస్. చందన, ఈసిఈ ద్వితీయ స్థానం పొందారని తెలుపగా, గెలిచిన క్రీడాకారలను కళాశాల డైరెక్టర్ వి.విజయ కుమార్ రెడ్డి,అధ్యాపక, అధ్యాపకేతర సుబ్బంది అభినందించారు. తమ విద్యార్ధులు చదువుతో పాటుగా క్రీడలలో కూడా రాణించడం సంతోషంగా ఉందని తెలిపారు. క్రీడాకారులకు అన్ని రకాలైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో కళాశాలయాజమన్యం తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిడిలుకే. శోభారాణి, రాముకుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఫీజులు కట్ట లేదని పరీక్షలు రాయనీయడం లేదు

### విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బీటెక్ చదువుతున్న కొందరు పేద విద్యార్థులు ఫీజులు కట్టలేదని పరీక్షలు రాయనీయకుండా గెంటివేసారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీజు విషయమై సంబంధిత హెచ్ఓడీలకు ఫోను చేసిన ప్పటికీ హెచ్ వో డీ లు ఫోన్లు లిఫ్ట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాశాల యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అవమానంతో ఆత్మహత్య చేసుకుంటే తన పిల్లల భవిష్యత్తు ఏమిటి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అమృత పథకంతో తాగునీటి సమస్య పరిష్కారం

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కొరకు కేంద్ర



ప్రభుత్వం అమృత పథకంలో ఎంపిక చేయడంపై ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ప్రధాని నరేంద్రమోడికి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ అమృత పథకం కింద గూడూరు పట్టణానికి 102 కోట్లు మంజూరు చేసి నట్లు తెలిపారు. గూడూరు పట్టణానికి గతంలో కండలేరు జలాశయం నుండి 600 ఎంఎం వ్యాసం గల జిఆర్‌పి పైప్ లైన్ వేసి నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ పైప్ లైన్‌కు తరచూ లీకులు ఏర్పడి నీటి సరఫరాలో సమస్య ఏర్పడుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా అమృత పథకం కింద కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 102 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో .జిఆర్‌పి లైన్‌ను డిఐ లైన్‌గా మార్పు చేస్తారన్నారు. డిఐ లైన్ వలన రాబోయే రోజులలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పట్టణ ప్రజలకు తాగునీటిని అందించవచ్చును. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పట్టణ ప్రజలకు త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సహకారం ఎనలేనిదని తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు

**గూడూరు రూరల్, మేజర్ న్యూస్:** గూడూరు పట్టణంలోని ఐదు కేంద్రాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి విద్యార్థినీ విద్యార్థులను తనికి చేసి పరీక్షా హాల్లోకి అనుమతించారు తల్లిదండ్రులు తమ పిల్లలను పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మనోధైర్యాన్ని తెలియజేశారు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.



## మాలల సింహగర్జనతో ప్రభుత్వాలు దిగిరావాలి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఎస్సీవర్గీకరణతో మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతున్న



ఈ ప్రభుత్వాలను బుద్ధి చెప్పే విధంగా మార్చి 23వ తేదీన జరిగే మాలల సింహగర్జన జయప్రదం చేయాలని తిరుపతి జిల్లా మాలల గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంట్రపాటి శ్రీనివాసులు మాల పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్ లో జరిగిన గూడూరు వెంకటగిరి సూళ్లూరుపేట నియోజకవర్గాల సమీక్ష సమావేశంలో ప్రతి మాల ఈనెల 23 వ తేదీ జరగబోయే మాలల సింహ గర్జనకు హాజరయ్యి రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను కాపాడుకోవాలని దాని కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం అవ్వాలని వెంట్రపాటి శ్రీనివాసులు మాల అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వద్ద జెడి రాజశేఖర్, జేఏసీ అధ్యక్షులు దేవి వరప్రసాద్, అశోక రత్నం, సుదర్శన్, పూతలపట్టు ప్రభాకర్, మల్లారపు మధు, జి ధన శేఖర్, ఆర్య అజయ్ కుమార్, రాజ్ కుమార్, వెంట్రపాటి వెంకయ్య, పాల మల్లికార్జున్, పి చిట్టిబాబు, మీజూరు శ్రీనివాసులు, డి ఏడుకొండలు, పనబాక గని, పర్వత వెంకటరమణయ్య, కేశవ్, రాజశేఖర్, కే కోటి, శంకర్, జె.గోపికృష్ణ, భూపతి, వి శ్రీనివాస్ రావు మాల, ఎన్వి రత్నం, మదన్ మిశ్రా, కిరణ్ కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారాన్ని కోరితే బెదిరింపా ?

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా సమాచారాన్ని పంపినట్లు రుజువు చూపమంటే ఎలాంటి రుజువు లేదని తెగేసి చెప్పారు. ఎంఈఓలు తనిఖీలకు సంబంధించిన సమాచారాన్ని కేవలం ఫోటోలతోనే సామాజిక మాధ్యమమైన వాట్సాప్‌లో ఇతరుల ద్వారా పోస్ట్ చేస్తుంటారు. ఆన్లైన్లో విజిట్ రిపోర్ట్ పంపిస్తున్నామని వాట్సాప్ గ్రూపులో మాత్రమే తెలియజేస్తున్నారు. విజిట్ రిపోర్టర్‌ను ఆన్లైన్లో పొందుపరుస్తామని ఎప్పుడు పత్రికా ముఖంగా ఎంఈఓలు తెలియజేసిన పాపాన పోలేదు. మండల విద్యా శాఖ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తే పత్రికలలో వారి సేవలను కొనియాడడం జరుగుతుంది. పెద్దపంజాణి మండలంలో విద్యా శాఖాధికార్యాలయమే లేదు. కాగా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఆవరణలో ఎంఈఓలను విలేకరి బెదిరించాడనేది కూడా పూర్తిగా అవాస్తవం. ప్రభుత్వ విద్యవ్యవస్థ దెబ్బతినే విధంగా అధికారులు ప్రవర్తిస్తే వాటిన సరిచేసే దిశగా పత్రికా విలేకరులు పనిచేస్తుంటారు. విద్యాశాఖ అధికారుల మనో బలం, గౌరవ మర్యాదలు అనేవి వారి ప్రవర్తనతోనే ఉంటాయి కానీ వాటిని ఎవరూ దెబ్బతీసే విధంగా ప్రవర్తించరు. ఇకనైనా పెద్దపంజాణి విద్యాశాఖ అధికారులు తీరు మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జిల్లా వైద్యారోగ్య శాఖలో గ్రూపు రాజకీయాలు

(మొదటిపేజీ తరువాయి)

కాదని కూడా తెలిసాయి. అయితే ఆ అధికారి బదిలీ అయిన తర్వాత వచ్చిన మరో అధికారి కూడా ఆ అధికారి అడుగుజాడల్లోని నడిచి తానేమి తక్కువ కాదంటూ ఈ గ్రూపు రాజకీయాలకు ఆజ్యం పోసి గ్రూపు లీడర్ల ద్వారా ఆ అధికారి కూడా అందిన గాడికి అందినంత మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి సిబ్బంది నుండి వివిధ రకాల పోస్టింగులు, డిప్యూటేషన్లు , బదిలీల రూపంలో దోచుకు తిన్నారు అనే విషయాలు కూడా ప్రస్తుత గ్రూపు రాజకీయాల్లో ఉన్నవారే కొంతమంది చెప్పుకొస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఆరోగ్య శాఖలో ఈ గ్రూపు రాజకీయాల కారణంగా ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు మనోవేదనకు గురవుతుండడంతో ప్రస్తుతం ఆ గ్రూపు రాజకీయాలకు చమరగీతం పాడి వైద్య ఆరోగ్యశాఖలో ఆ గ్రూపు లీడర్ల ఆదిపత్యాన్ని అడ్డుకోవాలని చూస్తున్న ఉన్నతాధికారిని సైతం వారు వారికి వత్తాసు పలుకుతున్న కొంతమంది ఫేక్ మీడియా సహకారంతో బెదిరింపులకు గురి చేసే విధంగా చూస్తున్నారని కూడా ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో గతంలో ఉన్నతాధికారుల వద్ద పనిచేసిన కొంతమంది సిబ్బందిని వారి వారి స్థానాల నుండి మరో స్థానానికి మార్చడంతో జీర్ణించుకో లేని వారు ఎలాగైనా తిరిగి తమ సీట్లను తామే దక్కించుకోవాలన్న నెపంతో ఇలాంటి శాఖ వ్యతిరేక విధానాలకు పూనుకుంటున్నారని తెలుస్తోంది. గుమస్తా స్థాయి ఉద్యోగుల్లో ఒకరు ఇద్దరు అదే విధంగా సూపర్డెంట్ స్థాయి సిబ్బందిలో మరో ఇద్దరు ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ నిక్కచ్చితంగా వైద్య ఆరోగ్య శాఖను పై అధికారుల సహకారంతో గాడిలో పెట్టాలని చూస్తున్న అధికారి పై విమర్శలు వచ్చే విధంగా కొన్ని ఫేక్ మీడియా ద్వారా పనికిరాని అసత్యపు విషయాలను మాధ్యమాలలో వచ్చే విధంగా చూస్తున్నారని కూడా తెలుస్తోంది.

కేవలం గుమస్తా, సూపర్డెంట్ స్థాయి సిబ్బంది కాకుండా గతంలో ఆ అధికారుల వద్ద వారి అడుగులకు మడుగులులొత్తిన ఇద్దరు వైద్య అధికారులు సైతం ఈ గ్రూపు రాజకీయాలకు అండగా ఉంటూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరువును బజారు పాలు చేసే విధంగా చూస్తున్నారని కూడా ఇదే శాఖలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది చెప్పుకుంటున్నారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని ఎక్స్టాబ్లేషన్ సెక్షన్ నందు పనిచేస్తున్న ఓ ఇద్దరు సిబ్బంది తో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రోగ్రామ్ ఆఫీసర్గా విధులు నిర్వహించిన మరో వైద్యుడు కూడా ఈ గ్రూపు రాజకీయాలకు వెన్నుదన్నుగా ఉండి ప్రస్తుతం జిల్లా వైద్యా ఆరోగ్య శాఖలో ఇలాంటి నీచమైన గ్రూపు రాజకీయాలకు పూనుకుంటున్నారని తెలుస్తోంది. వీరి ఆగడాలతో పాటు గ్రూపు లీడర్ల ఆగడాలను నేటి దినపత్రిక సూర్య మరో కథనంలో పాఠకులకు తెలియజేయనున్నది.

## బాల్య వివాహాలు సమాజానికి చేటు

**గూడూరు, మేజర్‌న్యూస్:** మహిళా దినత్సవం సందర్భంగా బాల వివాహాల కారణంగా జరిగే అనర్ంధాలపై అవగామన కార్యక్రమం నిర్వహించారు. గూడూరు మండలం విందూరు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడ తమ పిల్లలకు చిన్న వయస్సులో వివాహాలు చేయకుండా సహకరించాలని కోరారు. పెళ్లి వద్దు చదువు ముద్దు నినాదంతో బాలికలలో చెతన్యం నింపుతూ ర్యాలీగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్‌రావు, అంగ్‌వాడి కార్యకర్తలు లక్ష్మి, మీరమ్మ, పత్మ, సుజాత, కోటేశ్వరి, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ వెస్ట్ క్లబ్ సేవలు అభినందనీయం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని డి.ఎన్.ఆర్ కమ్యూనిటీ హాల్లో సోమవారం రోటరీ డిస్టిక్ గవర్నర్ సాధు. గోపాలకృష్ణ అధికారిక పర్యటనలో భాగంగా ఆయనకు క్లబ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు.రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన రెట్టపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులను, పీడీని సన్మానించి, ప్రోత్సాహ నగదును అందజేశారు. సరస్వతీ శిశు మందిరం పాఠశాలకు ఫర్నిచర్ అందజేసి, హాకీ క్రీడాకారులకు ప్రతినెలా అందించే పౌష్టికాహారం అందజేశారు. ఫ్రీజర్ బాక్సను అందించడంతోపాటు, మొక్కలు నాటారు. డిస్టిక్ గవర్నర్ మాట్లాడుతూ..పేద ప్రజలకు, విద్యార్థులకు రోటరీ వేస్ట్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని, గూడూరు పట్టణ పరిసర ప్రాంతాల్లో రోటరీ వేస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, సేవా కార్యక్రమంలో అలాగే కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని తెలియజేశారు. అనంతరం క్లబ్ సభ్యులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నాసిన నాగులు, చోళవరం గిరిబాబు, పి.డి.జి మునిగిరీష్, ఏ.జి వాసు గౌడ్, సీనియర్ రొటేరియన్స్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, శ్రీకంటి రామ్మోహనరావు, బి.శ్రీకాంత్ రెడ్డి, బండి ధనుంజయ రెడ్డి, ఎం.వాసు, బొమ్మిడి శ్రీనివాసులు, శేగు శ్రీనివాసులు,సనత్ కుమార్ రెడ్డి, సిద్ధారెడ్డి, హరినాథ్ రెడ్డి, స్వర్ణ రాజశేఖర్ రెడ్డి, దశరథ రామిరెడ్డి, మల్లు విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## క్రమం తప్పకుండా పారిశుధ్య పనుల నిర్వహణ

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం ఎల్లశిరి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో క్రమం తప్పకుండా పారిశుధ్య నివారణ పనులు చేపడుతున్నారు. సోమవారం పంచాయతీ పరిధిలోని ఎగువ గిరిజన కాలనీలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్త,ఇళ్లల్లోని తడి,పొడి చెత్తలను సేకరించి చెత్త వాహనాలు ద్వారా సంపద కేంద్రాలకు తరలించారు.చెత్త పన్ను వసూలు చేసిన గత ప్రభుత్వ హయాంలో సక్రమంగా చెత్త సేకరణ జరిగేది కాదని, ప్రస్తుతం వారానికోసారైనా ఆయా గ్రామాల్లో, ఇళ్లల్లో కార్మికుల ద్వారా చెత్తా చెదారాలు వాహనాల ద్వారా తరలించడంపై స్థానికులు హర్షం వక్తం చేశారు.మరోవైపు చెత్తపన్ను వసూలు లేకపోవడంపై ప్రస్తుత ప్రభుత్వం ప్రశంసలందుకుంటోంది. గ్రామంలో క్రమం తప్పకుండా పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రాధాన్యతనిస్తున్న అధికారుల పనితీరును పలువురు కొనియాడారు.



## పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తాం

### అర్బన్ తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని చిత్తూరు అర్బన్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 12 ఫిర్యాదులు రావడం జరిగిందని, వాటిలో తక్షణమే పరిష్కరించ కలిగిన సమస్యలను పరిష్కరించడం జరిగిందని, మిగిలిన సమస్యలను తక్కువ సమయంలోనే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## పాఠశాలను ఉంచాలని ఎంపీడీఓకు వినతి

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు మండలం కొండూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఉంచాలని సోమవారం ఎంపీడీఓ శ్రీనివాసరావుకు కొండూరు గ్రామానికి చెందిన మహిళలు వినతి పత్రం అందజేశారు. కొండూరు గ్రామంలో పాఠశాలలో చదువుతున్న 3, 4 తరగతి చదువుతున్న పిల్లలు తల్లిదండ్రులు, గ్రామస్తులు ఎంపీడీఓ శ్రీనివాసరావుతో మాట్లాడుతూ కొండూరు గ్రామంలో ఉన్న పాఠశాలను ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న తూపిలి గ్రామంకు తరలిస్తున్నారని, పాఠశాలను ఆపాలని తెలియజేశారు. ఎంపీడీవో శ్రీనివాసరావు స్పందించి మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలో పిల్లలుంటే పాఠశాల ఉంటుందని, అయినప్పటికీ సంబంధించిన ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని మహిళలకు ఎంపీడీవో భరోసా ఇచ్చారు. అనంతరం కొండూరు మహిళలు తహసిల్దార్ రామయ్య, మండల విద్యాశాఖ అధికారి నసీం అలీలకు కూడా గ్రీవెన్స్‌లో కొండూరు గ్రామంలోని పాఠశాలను ఉంచాలని వినతి పత్రం అందజేశారు.



## ట్రాక్టరు,మోటార్ సైకిల్ ఢీ.. స్కూటరిస్టు మృతి

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని బయ్యవారి కండ్రిగ రోడ్డు సమీపంలో ట్రాక్టర్, స్కూటర్ ఢీకొని స్కూటరిస్టు మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. మండలంలోని మన్నెమాలకు చెందిన మారయ్య(35) మృతి చెందారు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు బయ్యవారి కండ్రిగ నుండి ట్రాక్టర్ నాయుడుపేటకు వైపు తిరుగుతున్న సమయంలో కొత్తగుంట నుండి వస్తున్న స్కూటర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. మన్నెమాలకు చెందిన స్కూటరిస్టు మారయ్యకు ఘటనా స్థలంలో చేతి,కాలిపై గాయాలవడంతో స్పృహ కోల్పోయినట్లు తెలిపారు. 108 సాయంతో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలియగానే స్థానిక ఎస్ఐ చిన్న బలరామయ్య సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించి,హుటాహుటిన క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.కేసు నమోదు చేసినట్లు కూడా పోలీసులు తెలిపారు.



## అక్రమంగా గ్రావెల్ తరలిస్తే క్రిమినల్ చర్యలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూములలో ఆక్రమంగా గ్రావెల్ తరలిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని తహసిల్దార్ వెంకటరమణ హెచ్చరించారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెవిన్యూ, పోలీసులతో ప్రత్యేక గ్రంథాలు ఏర్పాటు చేశామన్నారు. ఆక్ర మంగా మట్టి తరలించే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. రెవిన్యూ మైన్స్ అనుమతులతోనే గ్రావెల్ తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వో, పోలీస్ శాఖ పాల్గొన్నారు.



## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి మహాప్రభో..



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం బయ్యవారి కండ్రిగ రహదారిపై స్పీడ్ బ్రేకర్‌లను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఎన్డి రోడ్డు నుండి బయ్యవారి కండ్రిగ, ఆలేటి పాడుల మీదుగా కొండాపురం వరకు రూ.5కోట్ల 35లక్షలతో ఇటీవల నూతనంగా రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి, పూర్తి చేశారు. గతంలో గతుకులమయంగా ఉన్న ఈ రోడ్డులో ప్రయాణం నెమ్మదిగా ఉండేది.ప్రస్తుతం కొత్త రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో వాహనాలు రయ్.. రయ్.. మంటూ దూసుకెళ్తున్నాయి. రహదారిపై స్పీడ్ బ్రేకర్‌లు లేక పోవడం వల్ల ప్రమా దాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. బయ్యవారికండ్రిక వద్ద రహదారి ఆనుకుని ఇరువైపులా నివాసనా గృహాలు, ప్రాథమిక పాఠశాల ఉండడం వాహనాలు వేగానికి మించి నడుపుతుండడంతో చిన్నపిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం పిల్లలు ఆడుకుంటున్న సమయంలో వాహనాలు వేగాన్ని మించి ప్రయాణిస్తుండడం ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుతో వాహనాల వేగం తగ్గి ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందన్నారు. గతంలో గ్రామానికి ప్రారంభంలోనూ, ప్రాథమిక పాఠశాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఉండేవని రోడ్డు నిర్మాణంలో వాటిని తొలగించాల న్నారు. స్పీడ్ బ్రేకర్లు తొలగించిన స్థానంలో మళ్లీ యధాతథంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ల నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు.



## సీఎంని విమర్శించే స్థాయికి వైకాపా నాయకులకు లేదు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, వైయస్సార్ పార్టీ చెందిన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఇంచార్జ్ కృపా లక్ష్మికి లేదని మండల తెలుగుదేశం పార్టీ చంగల్రా యాదవ్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు మార్చి ఒకటి ప్రజా వేదిక నిర్వహించి, ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి వైయస్సార్ పార్టీ నాయకులు విమర్శించడం అర్థరహితమన్నారు. చంద్రబాబునాయుడు ప్రజావేదికలో వైయస్సార్ పార్టీ అవినీతి అక్రమాలకు పాల్పడిన నాయకులకు ఎటువంటి పనులు చేసిన పాముకు పాలు పోసినట్లు విమర్శించారు. ఈ విషయంపై వైయస్సార్ పార్టీ నాయకులు వక్రీకరించి విమర్శిస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు బీగాల రమేష్ మాట్లాడుతూ మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి సతీమణి జడ్పిటిసిగా గెలిచి మూడు సంవత్సరాలు కావస్తున్న ఒక మండల సర్వసభ్య సమావేశానికి రాకపోవడం దారుణమన్నారు. వెంటనే జడ్పిటిసి పదవికి పరంజ్యోతి రాజీనామా చేసి దళిత మహిళలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నమలై, హేమంత్ రెడ్డి, రవి రాజు, పవన్, చంద్ర, అయ్యప్ప, చంద్ర పాల్గొన్నారు.

## వేగంగా పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అందే వినతులను వేగంగా పరిష్కరించాలని కమిషనర్ నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై వేగంగా క్షేత్రస్థాయి విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.



## షేక్ జిలానీ బాషాకు కేంబ్రిడ్జ్ డాక్టరేట్ ప్రధానం

### పలువురు హర్షం.. శుభాకాంక్షలు వెల్లువ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మానవ హక్కుల సంఘం (నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్) సమాచారహక్కు చట్టం జాతీయ అధ్యక్షులు షేక్ జిలానీ బాషాకు లండన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈనెల ఒకటో తేదీ శనివారం దేశ రాజధాని న్యూఢిల్లీలోని హాలిడే ఇన్ ఇంటర్నేషనల్ హెూటల్లో అంతర్జాతీయ మానవ హక్కుల నిపుణులు,విద్యావేత్తలు, సామాజిక



కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో డాక్టరేట్‌తో సత్కరించింది. జిలానీ డాక్టరేట్ అందుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మెట్టు గ్రామానికి చెందిన షేక్ జిలానీ బాషా మీడియా స్వేచ్ఛ, మానవ హక్కుల రక్షణ, సేవారంగాల్లో సుదీర్ఘ సేవలందించారు. అత్యున్నత స్థాయిలో సామాజిక న్యాయం,ప్రజాస్వామ్య విలువల ప్రచారంలో ఆయన కృషిని గుర్తించిన కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ఈ డాక్టరేట్‌ను ప్రకటించిందని ఆయన తెలిపారు.దేశం గర్వపడేలా, యువతకు మార్గదర్శకంగా, సామాజిక సేవే లక్ష్యంగా, సామాజిక న్యాయం,సమాచార స్వేచ్ఛ,మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో మరింత వేగంగా పనిచేస్తానన్న ఆయన గౌరవ డాక్టరేట్‌కు వన్నె తెచ్చేలా వ్యవహరిస్తామన్నారు. లండన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ అందుకున్న షేక్ జిలాని భాషాను వివిధ రంగాల నాయకులు, సామాజిక కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,మానవ హక్కుల సంఘం కార్యకర్తలు,అధికారులు, స్థానికులు పలువురు పూలమాలలు, శాలువాలతో సన్మానించి, సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.జిలానీ పనితీరు భవిష్యత్తులో మార్గదర్శకంగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# గజవాహనంపై శ్రీవారి చిద్విలాసం

**- నేత్రపర్వం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు**



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** మండలంలోని తొండమానపురలో టిటిడి అనుబంధాలయమైన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఆరవ రోజు నిర్వహించారు. ఆలయ అర్చకులు సోమవారం ఉదయం 6:30 గంటలకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొల్పారు. ఏడు గంటలకు భక్తులకు సర్వదర్శనం కల్పించారు. ఉదయం 11 గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అభిషేక మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్ల అభిషేకాన్ని నిర్వహించారు. రాత్రి 8:30 గంటల వరకు స్వామీ అమ్మవార్ల సర్వదర్శనం భక్తులు కు అనుమతి ఇచ్చారు. రాత్రి 8:30 గంటల నుంచి గజవాహనం పై విహారిస్తూ భక్తులను కటాక్షంచారు. గజ వాహన సేవలకు హాజరైన భక్తులు గోవిందా.. గోవిందా అంటూ ముందుకు సాగారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు ఆనంద్, రవి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బ్రహ్మోత్సవాల్లో నేడు :**తొండమాపురం లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఏడవ రోజు ఉదయం 6:30 గంటలకు స్వామి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేలుకొలుపునున్నారు. రాత్రి 8:30 గంటలకు స్వామివారు చంద్రప్రభ వాహనంపై ఊరేగనున్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయండి

**: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్ :** ఈ నెల 14వ తేది పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. జనసైనికులు, యువకులు, వీరమహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రతి ఒక్కరూ సభకు హాజరై దేశంలో కనివిని రీతిలో జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ నెల 12,13,14 తేదీల్లో పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయడంపై తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఇన్చార్జిలతో సన్నాహత సమావేశాన్ని పార్లమెంట్ సమన్వయ కర్త హెూదాలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన నివాసంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ప్రతి నియోజకవర్గం నుంచి 300 మందికి తగ్గకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు హాజరు అయ్యే ల చూడాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అయితే కొంతమంది నియోజకవర్గ ఇన్చార్జీలు ఐదు వందల మందిని సభకు తరలించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ నెల 12 నుంచి 14 వరకు జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయడంపై సన్నాహక సమావేశంలో చర్చించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి పిఠాపురానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు పైనా చర్చినట్లు ఆయన చెప్పారు. దేశ రాజకీయాల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించి రికార్డు సృష్టించినట్లే ఆవిర్భవ దినోత్సవాన్ని విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. జనసేన చీఫ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి జనసేన ఇన్చార్జి తోట వినూత, సత్యవేడు ఇన్చార్జి లావణ్య కుమార్, తిరుపతి నుంచి రాజా రెడ్డి, సర్వేపల్లి ఇన్చార్జి సురేష్ నాయుడు, గూడూరు ఇన్చార్జి మునిగిరిష్, వెంకటగిరి ఇన్చార్జి ప్రకాష్, సూళ్లూరుపేట ఇన్చార్జి మహబూబ్ బాషా, చంద్రగిరి ఇన్చార్జి దేవర మనోహర్, రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు తమ్మినేని వెంకటేశ్వర రావు, ఆకేపాటి సుభాషిణి, హేమకుమార్, చంద్రబాబు, మధుబాబు, హరిశంకర్, పుటుకూరి ఆనంద్, విజయ్ కుమార్, తోట కృష్ణయ్య, ఆకుల వనజ తదితరులు పాల్గొన్నారు.



# నాటు సారాను కట్టడి చేద్దాం

**- డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ విజయ శేఖర్**

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పెద్ద తండా లో సోమవారం రాత్రి గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ విజయ శేఖర్ మాట్లాడుతూ నాటు సారా ఆరోగ్యానికి హానికరమైన చెడు పదార్థాలతో చేయబడుతుంది. కనుక ఇటువంటి నాటు సారాను తాగితే చనిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. నిపుణులు తెలిపిన దాని ప్రకారం నాటు సారా శరీరంలో ప్రవేశించిన వెంటనే రసాయన చర్యలు జరిగి శరీరంలోని మెదడు కేంద్ర నాడి గుండె కాలేయం, శ్వాసకోశ సమస్యలు రావడంతో అంతర్గత అవయవాలు పనిచేయడం మానేస్తాయని దీనివల్ల మనిషి చనిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. అందువలన నాటు సారాను నిర్మూలించడానికి గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నాటు సారాను తయారు చేయడానికి కావలసిన జాగరి బెల్లం నవాసాగరం తాండాలలోకి రాకుండా గ్రామ కమిటీల ద్వారా కట్టడి చేస్తున్నామన్నారు. చిత్తూరు తిరుపతి జిల్లాలలో ఏ కేటగిరి తండాలు 10 ఉన్నాయని అందులో ఈ తండా కూడా ఒకటి అన్నారు. తాండల్లోని ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చి వారికి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయించి ఇతర వృత్తులలో వారి కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ చిత్తూరు శ్రీనివాసులు, విజయవాడ స్టేట్ టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, ఎక్సైజ్ సూపర్డెంట్ చిత్తూరు శ్రీనివాసులు, ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైస్ సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, పుంగనూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది, గ్రామ ప్రజలు, సర్పంచ్, విఆర్ఓ పాల్గొన్నారు.

# లింగ సమానత్వం దేశ పురోగతికి చాలా ముఖ్యం



**శాంతిపురం మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించబ డుతున్న మహిళా సాధికార వారోత్స వాలు మార్చి ఒకటి నుండి మార్చి ఎనిమిదో తారీకు వంకు జిల్లా ఎస్పీ వి ఎన్ మణికంఠ చందోలు ఆదేశాలపై నిర్వహిస్తున్నట్టు రాళ్ళబూదుగూరు సబ్ ఇన్స్పెక్టర్ ఐ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాల తుమ్మిసి నందు లింగ సమానత్వ అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఒక దేశ పురోగతి ప్రభావితం చేసే అంశాల్లో లింగ సమానత్వం ముఖ్యమైనదని, మానవ వనరుల్లో సగభాగమైన మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్న దేశాలు ఆర్థికంగా ప్రగతి మార్గంలో ముందుకు వెళుతున్నాయని ఆయన అన్నారు. మహిళలను అవమానించే కుశంస్కారం కొంతమందిని అప్పుడప్పుడు ఆవహిస్తోంది అని ఇకపై దాన్ని పూర్తిగా వదిలేసి స్త్రీల గౌరవానికి భంగం కలిగే ఒక్క మాట కూడా మాట్లాడకూడదు అని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారని అన్నారు. లింగ సమానత్వం అంశంపై వ్యాసరచన పోటీలలో బాగా రాసిన విద్యార్థులు ముగ్గురికి మార్చి 8వ తారీఖున రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ నందు బహుమతి ప్రధానం చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# టిటిడికి రెండు ఎలక్ట్రిక్ స్కూటర్లు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుపతి ఏఎంఆర్‌డి బిల్డర్స్ ఎండిలు మారుతి నాయుడు, దేవేంద్ర నాయుడు సోమవారం ఉదయం శ్రీవారి ఆలయం ముందు 2.28 లక్షలు విలువైన రెండు బజాజ్ ఎలక్ట్రిక్ స్కూటర్లు టిటిడికి విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట స్కూటర్లకు పూజలు నిర్వహించి డిప్యూటీ ఈవో లోకనాథంకు స్కూటర్ల తాళాలు అందించారు.

# బ్రహ్మోత్సవాల్లో సేవలు అందించడం పూర్వజన్మ సుకృతం

**– జిల్లా రోవర్ కమిషనర్ టి. రమేష్ బాబు.**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వాయులింగేశ్వరుని ప్రతిఏడాది అత్యంత వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో 200 మంది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో మందితో సేవలందించడం పూర్వజన్మ సుకృతమని జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు తెలిపారు. ఈ ఏడాది 300 మంది రోవర్లు, రేంజర్లు శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలలో భక్తులకు మూడు రోజుల పాటు విశేష సేవలందించి, పలువురి మన్నలను పొందారు. ఈ సందర్భంగా జిల్లా రోవర్ కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు సూర్య మేజర్ ప్రతినిధితో మాట్లాడుతూ.. 1995 నుండి ఇప్పటి వరకు నిర్వీరామంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో శ్రీకాళహస్తిలో వివిధ పాఠశాల, కళాశాలలో చదువుతున్న స్కౌట్స్ అండ్ గైడ్స్, రోవర్లు, రేంజర్లు 200 నుండి 300 మంది వరకు ప్రతి ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో అత్యంత కీలకమైన శివరాత్రి, స్వామి అమ్మవార్ల రథోత్సవం, తెప్పోత్సవం, కళ్యాణోత్సవం, పల్లకీసేవా ఉత్సవాలలో భక్తులకు సేవలను అందిస్తారన్నారు. శివరాత్రి రోజున క్యూ లైన్లలలో భక్తులను క్రమంబద్దీకరించడం, తాగునీరు, మజ్జిగ, పాలు, బిస్కెట్లు వంటి సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటారు. వికలాంగులు, వృద్ధులకు సహాయంగా ఉంటూ, దర్శనం చేయిస్తారు. రథోత్సవం, తెప్పోత్సవం సందర్భంగా రథచక్రాల వద్దకు భక్తులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటారు. కళ్యాణోత్సవం వేదిక వద్ద కూడా భక్తులకు సేవలందిస్తారని చెప్పారు. 30 ఏళ్లుగా బ్రహ్మోత్సవాలలో సేవలు అందించేందుకు రోవర్ లీడర్ ఎం. ఉమేష్ రావు, స్కౌట్ మాస్టర్లు, అజారుద్దీన్, మహేంద్ర, విద్యాసాగర్, సుబ్రహ్మణ్యం, ధనుష్‌లు సమన్వయం, స్థానిక పాఠశాల, కళాశాలల యాజమాన్యంతో పాటు జిల్లా స్కౌట్ చీఫ్ కమిషనర్, డిఇఓ, కమిషనర్లు, కార్యదర్శి, ఏఎస్ఓసీ ప్రోత్సాహం, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అధికారులు సహకారం వల్లే సాధ్య మవుతోందని తెలిపారు.







# తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు

**- రూ.1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి**
**- ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం**
**- వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు**



**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :**
తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్...పారిశ్రామిక అవరసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టబడిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు.

**లక్ష్యానికి తొలి అడుగు ఇది**

స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలిఅడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (%×జజు%) పాలసీ 2024 కింద 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. 'గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఎన్నో వనరులు...వినియోగించుకోండి**

విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

**ప్రాజెక్టుతో ఎన్నో లాభాలు**

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుచిం 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తంమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గార తగ్గింపు సాధ్యమవుతుంది.

**హీరో ఫ్యూచర్ ఎనర్జీస్**



2012లో స్థాపించిన హీరో గ్రూపు పునరుత్పాదక ఇంధన విభాగం హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ పవన, సౌర, హైబ్రిడ్ ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టి పెట్టి పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నిస్తోంది. భారతదేశం, యుకె, ఉక్రెయిన్, వియత్నాం, బంగ్లాదేశ్‌లో 1.9 %+ఔ% సామర్థ్యంతో ప్రాజెక్టులను నిర్వహిస్తూ రూ.1,460 కోట్ల వార్షిక ఆదాయం సాధిస్తూ ఈ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకుంటోంది. ప్రపంచ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా, 2030 నాటికి సామర్థ్యాన్ని 30 %+ఔ%కి పెంచడానికి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధంగా ఉంది.

**రాక్‌మాన్ ఇండస్ట్రీస్**

1960లో స్థాపించిన హీరో గ్రూప్‌లో భాగమైన రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్ అల్యూమినియం డై-కాస్టింగ్ భాగాలు, అధునాతన కార్బన్ సంబంధిత ఆటో భాగాల తయారీదారు. లుధియానా, హరిద్వార్, చెన్నై, బవాల్, సూరత్, వడోదర, తిరుపతి ప్లాంట్లతో రూ.2,390 కోట్ల వార్షిక ఆదాయం కలిగి ఉంది. ఏరోస్పేస్, హై-ఎండ్ ఆటోమోటివ్ రంగాల్లోకి ప్రవేశించింది. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌసిక్ మన్నా, ఓహ్మియం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

## గ్రామీణ యువతీ యువకులకు..ఉపాధి శిక్షణ తరగతులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** దీన దయాలు ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు మూడు నెలల ఉచిత శిక్షణ,వంద శాతం ఉద్యోగావకాశం కల్పిస్తూ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏ2బి డియుజికేవై స్కిల్స్ అకాడమీ ప్రిన్సిపాల్ కొండ మురళీమోహన్ తెలిపారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ కోర్సు ప్రవేశానికి పదో తరగతి పాస్ అయి గ్రామీణ అభ్యర్థులుగా ఉండాలన్నారు.కౌంటర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రెస్టారెంట్ క్యాపిటల్ కోర్సులలో మూడు నెలల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు.అభ్యర్థులు 18 సంవత్సరముల నుండి 30 సంవత్సరముల లోపు వయసు కలిగిన వారై ఉండాలని ఆయన తెలిపారు. శిక్షణ తరగతులలో ఉచిత పాఠ్య పుస్తకాలు తెలిపారు.యూనిఫాం తో పాటు బాల బాలికలకు హాస్టల్ వసతి కల్పించి ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. తిరుచానూరు రోడ్డులోని లక్ష్మీ సర్కిల్ ఎదురుగానున్న నెంబర్ 193 కాకతీయ నగర్ ఎస్బిఐ హాలిడే హోమ్ దగ్గర శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, అభ్యర్థులు ఆరు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,ఆధార్ కార్డు,పదవ తరగతి సర్టిఫికెట్,బ్యాంక్ పాస్ బుక్,రేషన్ కార్డు,క్యాస్ట్ సర్టిఫికెట్లు తీసుకుని రావాల్సిందిగా ఆయన తెలియజేశారు.సమావేశంలో ధనుంజయ్,దివ్య,లత, శ్రావణి పాల్గొన్నారు.

## మెగా నిర్లక్ష్యం .. రెండు నెలలుగా వేతనాలు ఎగవేత.. రోడ్డెక్కిన కార్మికులు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** మదనపల్లి-నాయుడుపేట ఆరులైన్ల జాతీయ రహదారి విస్తరణ పేరిట పనులు ప్రారంభించిన మెగా సంస్థ అడుగడుగునా కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోంది. కార్మికుల భద్రతను గాలికొదిలేసిన ఆ సంస్థ వేతనాలు విషయంలోనూ ఎగవేత ధోరణిని అవలంబిస్తోంది. మెగా సంస్థకు మ్యాన్ పవర్ ను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ గత రెండు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదు. దీంతో కార్మికులు సోమవారం శ్రీకాళహస్తి సమీపంలో ఉన్న మెగా బేస్ క్యాంపు వద్ద గేట్లను మూసి నిరసన తెలియజేశారు. తమకు వేతనాలు చెల్లించేంత వరకు పనులు చేయబోమంటూ సహాయ నిరాకరణ చేశారు. కనీసం సంక్రాంతికి కూడా తమకు వేతనాలు చెల్లించక పోవడంతో పండుగను కుటుంబంతో కలిసి ఆనందంగా జరుపుకోలేక పోయామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని కార్మికుల పట్ల మెగా సంస్థ నిర్లక్ష్యం వీడి వేతనాలు వెంటనే మంజూరయ్యేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేకుంటే మెగా పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్మికులు ఆందోళనతో దిగొచ్చిన మెగా జీఎం మల్లికార్జున మంగళవారం సాయంత్రం లోపు జీతాలు చెల్లించే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు.



## కలెక్టర్ సార్... మా కాలనీ సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయండి

**- అధికారులకు అరుంధతి కాలనీ వాసుల విన్నపం**



**ఓజిలి, మేజర్ న్యూస్:** కలెక్టర్ సార్ మా అరుంధతి వాడ కాలనీకి సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని పెద్దపరియ ఎస్సీ కాలనీవాసులు వేడుకుంటున్నారు. సిమెంట్ రహదారి ఏర్పాటుకు అడ్డుపడుతూ, అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని పెద్ద పరియ అరుంధతివాడి గ్రామ ప్రజలు అధికారులను వేడుకున్నారు. అధ్వానంగా ఉన్న అంతర్గత రహదారికి సంబంధించి కాలనీలో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయనీకుండా ఆటంకం కలిగిస్తు న్న వారిపై చర్యలు తీసుకోవాలని పెద్దపరి య ఎస్సీ కాలనీవాసులు అధికారులను ప్రదేపడ్డారు. అరుంధతివాడలోని మాతమ్మ దేవస్థానం పక్కన ఉన్న రహదా రికి సిమెంట్ రోడ్డు మంజూరు అయిందని, ఆ రహదారి నిర్మాణ పనులను చెయ్యనీయకుండా పరిసర ప్రాంతంలో ఉన్న కొందరు ఆటంకం కలిగిస్తు న్నారని తెలియజేశారు.ఈ సందర్భంగా అరుం ధతివాడకు చెందిన ప్రజలు మాట్లాడు తూ గత కొన్ని దశాబ్దాలుగా అరుంధతి వాడలో మృతి చెందిన వారికి కర్మకాండలను నిర్వహిం చేందుకు ఈ రహదారి ద్వారా వెళ్లే వారిని ఈ రహదారిని ఒకరు ఆక్రమించుకొని ఆటంకం కలిగిస్తున్నారని పలుసార్లు ఎంపీడీవోకి, ఎమ్మార్వోకి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ప్రస్తుతం మంజూరైన సిమెంట్ రహదారిని కూడా ఏర్పాటు చేయకుండా అడ్డుకుంటున్నారని దీనిపై జిల్లా ఉన్నత అధికారులు స్పందించి సిమెంట్ రహదారి ఏర్పాటు చేసి అభివృద్ధికి సహకరించాలని అధికారులను అరుంధతివాడ ప్రజలు వేడుకుంటున్నారు. కాలనీలో శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా అధికారులు చర్యలు చేపట్టాలని అరుంధతి వాడ కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

## పుత్తూరులో చైన్ స్నాచర్ అరెస్ట్

**- రూ.రెండు లక్షల 36,800 విలువ చేసే బంగారు నగలు స్వాధీనం**



**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ చైన్ స్నాచర్ ను పుత్తూరు పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుండి సుమారు రెండు లక్షల 36,800 విలువచేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. డి ఎస్ పి రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా.... తిరుపతి ఎస్ పి ఆదేశాల మేరకు పుత్తూరు పట్టణానికి చెందిన వెంకటరమణ రాజు సతీమణి భారతి మెడలోని సుమారు 32 గ్రాముల బంగారు చైన్ ను పుంగునూరులోని పాలెం పల్లె కు చెందిన కొత్తపల్లిచెంగల్ రాయలు కుమారుడు కొత్తపల్లి బాలకృష్ణ (40) అనే వ్యక్తి పట్టణంలో బాడుగకు ఇల్లు కావాలని భారతి అనే మహిళ వద్ద అడగగా ఆమె మిద్దె పై ఉన్న ఖాళీ ఇల్లు చూపించాలని కోరాడు. దీంతో వెంకటరమణ రాజు భార్య భారతి అతనికి ఇల్లు చూపే క్రమంలో ఆమె మేడలోని సుమారు 32 గ్రాముల బంగారు చైన్ ను లాక్కొని వెళ్ళిపోయాడని డిఎస్పి రవి కుమార్ తెలిపారు. దీంతో భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తమ సిబ్బంది సి ఐ సురేంద్ర నాయుడు, ఎస్సై ఓబయ్యలు కలిసి కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేశారన్నారు. సోమవారం వేపగుంట సమయంలో సమీపంలో ముద్దాయి బాలకృష్ణని అరెస్ట్ చేసి గ్రామస్తుల సమక్షంలో విచారించగా బాలకృష్ణ అనే వ్యక్తి నేరం అంగీకరించారని సి ఐ సురేంద్ర నాయుడు. తెలిపారు. పుత్తూరు అర్బన్ ఎస్ఐ ఓభయ్య చాకచక్యంగా అత్యల్పకాలంలో కేసును చేదించారని తెలిపారు. అంతేకాకుండా ముద్దాయి బాలకృష్ణ నుంచి 32 గ్రాముల బంగారు చైన్ ను స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు అతి తక్కువ కాలంలో కేసును చేదించిన సిఐ సురేంద్ర నాయుడు, ఎస్ ఐ ఓబయ్య పోలీస్ సిబ్బంది దాము, వేలు, రఘు,ఉదయగిరి అభినందించి సి ఐ సురేంద్ర నాయుడు,ఎస్ ఐ ఓబయ్య రివార్డ్ ఇవ్వాలని ఎస్ పికి ప్రతిపాదించినట్లు డిఎస్పి రవికుమార్ తెలిపారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఫ్యాడ్స్ పెన్నులు పంపిణీ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సహాయ సహకారాలతో తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట జడ్పీ హైస్కూల్ నందు సోమవారం పంచాయతీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి ఎగ్జామ్ రాసే విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్లు, సార్ నర్స్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బీరుదాల భాస్కర్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు అందరూ ఎగ్జామ్స్ టైంలో టెన్షన్ లేకుండా ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. కష్టపడి చదువుకుండా, ఇష్టపడి చదవి మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కేశవుల శెట్టి, తులసి రామ్ రెడ్డి, డాక్టర్ సిద్దు రాయల్, రాధా రాయల్, పద్మమ్మ, జయ చంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం, మనోహర్, వెంకటేష్ నాయుడు, లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## చెంచు లక్ష్మి కాలనీ వద్ద తూము ఏర్పాటు చేయండి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలో అవిలాల, లింగేశ్వర నగర్, సాయి నగర్ గ్రామపంచాయతీలలో ఎవరైనా చనిపోతే దహన క్రియల కొరకు దాదాపుగా నేషనల్ హైవే మీద 7 కిలోమీటర్లు వెళ్లవలసి వస్తుందని, నేషనల్ హైవే చెంచు లక్ష్మి కాలనీ వద్ద10 అడుగుల వెడల్పుతో తూము ఏర్పాటు చేయడంతో మూడు పంచాయతీలకు దహన క్రియలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని సోమవారం కలెక్టరేట్లో ప్రజా స్పందనలో అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవిలాల సర్పంచ్ వెంకటరమణ, సాయి నగర్ సర్పంచ్ వెంకటరమణ పాల్గొన్నారు.

## ఈనెల 5న బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలో పరిషత్ కార్యాలయంలో ఈనెల 5వ తేదీన ఉదయం 10:30 గంటలకు వెనుకబడిన తరగతుల వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల మంజూరుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు నాయుడుపేట ఎంపీడీవో కె.సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ఈనెల 5వ తేదీన జరుగునున్న ఇంటర్వ్యూలకు ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని ఆయన సూచించారు. నాయుడుపేట మండలంలోని రూరల్ ప్రాంతాలకు 26 సబ్సిడీ రుణాలు మంజూరైనట్లు ఎంపీడీవో తెలియజేశారు.

## కర్నూలు వైద్యకళాశాలకు వన్నెతెచ్చిన హిమబిందు..



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని పాకాల వారి పల్లికి చెందిన గుడి హిమబిందు కర్నూలు వైద్య కళాశాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి ఎండి పట్టా పుచ్చుకొని కర్నూలు వైద్య కళాశాలకు వన్నె తెచ్చారు. పాకాల వారి పల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గుడి చెంగల్ రాయలు, మహేశ్వరి దంపతుల కుమార్తె గుడి హిమబిందు కర్నూలు వైద్య కళాశాలలో పాతాలజీ విభాగంలో థియరీ పరీక్షలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన గుడి హిమబిందు ఎం.డి కళాశాలకు వన్నె తేవడంతో ఆ కళాశాల అధ్యాపక బృందం ఆమెను అభినందించారు. హిమ బిందు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతాభినందులను తెలిపారు.

## బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలు పులగల లక్ష్మి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలం గొట్టిప్రోలు హైస్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యా యురాలు పులగల లక్ష్మి సరోజినీ నాయుడు బెస్ట్ టీచర్ అవార్డుకు ఎంపికయ్యారు.నెల్లూరు నగరంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో నెల్లూరు జిల్లా ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్, సీ.ఎం.వి చంద్ర కుమార్ లు సరోజినీ నాయుడు బెస్ట్ టీచర్స్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా డీఈవో డాక్టర్ రాజా బాలాజీ రావు,రావూస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై కోటేశ్వరరావు లు ఉపాధ్యాయురాలు పులగల లక్ష్మికి సరోజినీ నాయుడు బెస్ట్ టీచర్స్ అవార్డును అందజేశారు. అనంతరం ఉపాధ్యాయురాలు పులగల లక్ష్మి,డాక్టర్ వై. రామసుబ్బయ్య దంపతులకు శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ టాటా వెంకట రామ్ కుమార్,ఎంఈఓ అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మొదటి రోజు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష సమయం కాగా విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశాలు ఉండడంతో విద్యార్థులు ఉదయం 8 గంటల నుంచే పరీక్షా కేంద్రాల వద్ద కుచేరుకున్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు, శ్రీవేమ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9గంటలకు పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో అరగంట ముందుగానే ఆయా పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు చేరుకున్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## పౌర హక్కులపై అవగాహన అవసరం



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధి లోని 8వ వార్డు పరమసముద్రం ప్రాంతంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం విజయవంతంగా ముగిసినట్టు మండల తాసిల్దారు చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు చెందిన దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సంక్షేమ పథకాలను పేద దళిత సభ్యులు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు ప్రతాప్ సింహా, మురుగేష్, మాజీ సర్పంచ్ శివశంకర్, రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కుప్పం నియోకవర్గంలో ఎద్దుల పోటీలు నిషేధం

**కుప్పం, మేజర్‌న్యూస్ :** జల్లికట్టు, ఎద్దుల పండగ, మైలారు పండుగ పేరుతో ఎద్దుల పోటీలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని డిఎస్పి పార్థసారథి పత్రికా ప్రకటనలో తెలిపారు. వాటి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కుప్పం సబ్ డివిజన్ పరిధిలోని కుప్పం పట్టణం, కుప్పం, గుడుపల్లి, శాంతిపురం, రామకుప్పం మండలాల పరిధిలో ఎద్దుల పోటీలను నిషేధిస్తున్నట్టు తెలిపారు. చట్ట వ్యతిరేకంగా కుప్పం సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా ఎద్దుల పోటీలు నిర్వహిస్తే, అట్టి వారిపై జంతు సంరక్షన చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా ఎద్దుల పోటీలు నిర్వహించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ కొండ మల్లీ శ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## బంగారు గొలుసు అప్పగింత



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం కొత్త కండ్రిగ గ్రామానికి చెందిన కే ప్రేమ్ కుమార్ సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్ల దర్శనార్థమై విచ్చేశారు. ఈ సందర్భంగా మూడు సవర్ల బంగారు బ్రాస్లెట్ ను పోగొట్టు కోవడం జరిగింది. దీని విలువ సుమారు 2 లక్షలు విలువ చేసే బ్రాస్లెట్ సదరు బ్రాస్లెట్ ను పారిశుధ్య విభాగంలో పనిచేయుచు సీ మాధవయ్య రెగ్యులర్ స్వీపర్ వారు సదరు బ్రాస్లెట్ను గుర్తించి శ్రీకాళహస్తి పట్టణం పోలీస్ సిబ్బందికి అందజేశారు. సదరు బ్రాస్లెట్ ప్రేమ్ కుమార్‌కి శ్రీకాళహస్తి పట్టణం పోలీస్ సిబ్బంది ద్వారా తిరిగి అందజేయడం జరిగింది.

అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులు సాధించండి 03సిటీఆర్42
రామచంద్రపురం, మేజర్ న్యూస్:
పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులు కావాలని టిడిపి మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సొంత నిధులతో కొనుగోలు చేసిన పరీక్ష సమగ్రని మండలంలోని 9 ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిందు మాధవి ,మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, కోరహరి ప్రసాద్ నాయుడు, లెక్కల సురేంద్ర నాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, అక్క దేవరాజులు, వెంకటేష్ నాయుడు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు

## తమిళనాడుకు వెళ్లి పెన్షన్ పంపిణీ



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు నిరుపేదలకు వరంలా పరిణమించాయి. దీంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చోటు చేసుకుంటోంది. ప్రతి మాసం ఒకటవ తేదీనే టంచన్ గా పింఛన్ అందుతుందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొందరు పేషెంట్లకు ఇచ్చే పెన్షన్ వారికి అన్ని విధాల సాయంగా ఉంటోంది. ఆమందూరు గ్రామ పంచాయతీ బాలకృష్ణ పురం గ్రామానికి చెందిన కోదండం ప్రకాశంకు పెన్షన్ ప్రతి మాసం 15,000 రూపాయలు ప్రభుత్వం అందిస్తోంది. ప్రస్తుతం ఆయన చెన్నై నగరానికి కాట్పాడికి మధ్య ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో అనారోగ్యం చేత చికిత్స పొందుతున్నారు. ఒకటవ తేదీ పెన్షన్ ఆయన కుటుంబానికి అండగా ఉంటుంది అని గ్రామస్తులు ఎంపీడీవో సౌభాగ్యం. సర్పంచ్ బొడుగు బాల గురునాథం యాదవ్ కు, పంచాయతీ కార్యదర్శి టి సుధాకర్‌లు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధికారులు స్పందించి పెన్షన్ దారునికి పెన్షన్ సొమ్ము ఆసరాగా ఉంటుందని ఆమందూరు వెల్ఫేర్ అసిస్టెంట్ సూరప రాజు ఆనంద్ తమిళనాడుకు వెళ్లి ఆసుపత్రిలో కోదండం ప్రకాశంకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశం కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా ఫిర్యాదులు స్వీకరణ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తాసిల్దార్ నాగరాజు ఎంపీడీవో చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమం మండల ప్రజల నుంచి ఫిర్యాదు లును స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వాసుకి వైకాపా నేతల నివాళులు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వాసు అనారోగ్యంతో మృతిచెం దారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కంట ఉదయ్ కుమార్, దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు సాధనమున్న రాయల్, బుల్లెట్ జయాశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రంథాలయం చైర్మెన్‌ను కలిసిన ఇర్షాద్



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గ్రంథాలయం చైర్మెన్ గోనుగుంట్ల కోటేశ్వరరావును దివ్యాంగుల విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు షేక్ ఇర్షాద్, దివ్యాంగులు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దాది శ్రీనులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రభుత్వం ప్రత్యేక ప్రతిభావంతులకు ఇచ్చే రుణాలు మంజూరుకు కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబును కూడా కలిశారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల విభాగం పుంగనూరు ఇన్చార్జి మహ్మదలీ, దివ్యాంగుల సంఘం మండల కార్యవర్గ సభ్యులు అబ్దుల్ రెహమాన్, దిలీప్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నాటు సారా నిర్మూలనపై అవగాహన సదస్సు



**కేవిబి పురం, మేజర్‌న్యూస్:** అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ చిత్తూరు. వారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారు. వారి సిబ్బంది కెవిబి పురం మండలం రంగయ్యగుంట గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం, గ్రామమునందు అక్రమ నాటుసారాయి తయారీ విధానాన్ని, నాటుసారా తాగేవారిని పూర్తిగా నిర్మూలించే దిశగా అడుగులు వేయుటకు ఈ కార్యక్రమాలను చేయడం జరిగినది. గ్రామము నందు గ్రామాధికారులు, ఎక్సైజ్ అధికారులు గ్రామస్తులకు అటువంటి అక్రమ నాటుసారాయి గురించి వాటి దుష్ప్రభావాలగురించి తెలియజేసి తయారీదారులను, తాగేవారిని పూర్తిగా మాన్పించుటకు ఈ కార్యక్రమం నందు పాల్గొన్నవారు. లావణ్య ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ శ్రీకాళహస్తి, కె భాస్కర్, నిరంజన్ రెడ్డి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాళహస్తి మరియు సిబ్బంది ,సచివాలయ సిబ్బంది, వీఆర్వో, స్కూల్ హెడ్ మాస్టర్,సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.

## పూరిల్లు దగ్ధం... రూ.5 లక్షల నష్టం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** బలిజపల్లి హరిజనవాడకు చెందిన భాస్కర్ పూరిల్లు సోమవారం ప్రమాదవశాత్తు దగ్గం అయింది. స్థానికుల వివరాల మేరకు బలిజపల్లి హరిజనవాడకు చెందిన భాస్కర్ కుటుంబం కూలి పని చేసే జీవనం సాగిస్తున్నారు. మాధవి, తిరుపతి దగ్గర మేస్త్రి పనికి సోమవారం ఉదయం భార్యాభర్తలు కలసి పనులకు వెళ్లారు. పిల్లలు పాఠశాలకు వెళ్లారు ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు పూర్తిగా ఖాళీ బూడిద అయింది. స్థానికులు మంటలు అదుపు చేయడానికి విఫల యత్నం చేశారు. ఇంటిలో ఉన్న సుమారు లక్ష 30 వేల రూపాయలు నగదు ఐదున్నర తులాల బంగారు ఇతర వస్తువులు అగ్నికి ఆహుతులైనట్లు బాధితులు తెలిపారు. ప్రమాదవ స్థలానికి వీఆర్వో గుణ భూషణ్ నాయుడు చేరుకుని పరిశీలించారు. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు అదుపు చేశారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను తనిఖీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఈ పరీక్షలకు 325 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా దీంట్లో 13 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరెంట్ స్వరూపారాణి తెలిపారు. ఈ పరీక్షలను ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీ చేశారు. డిపార్ట్మెంట్ అధికారిగా బ్రహ్మానంద వ్యవహరించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 శిక్షలు అమలులో ఉన్నట్లు ఆమె తెలిపారు.

## బాలికల వసతి గృహంలో నిర్మిస్తున్న ప్రహరీ గోడ పరిశీలన

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ బాలికల వసతి గృహం నందు జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించిన.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజయ్, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, నియోజకవర్గ సంయుక్త కార్యదర్శి అన్నామలై, ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, ఉపాధ్యక్షులు చార్లెస్, ప్రధాన కార్యదర్శి సురేష్, మండల కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్ కుమార్, జనసేన సీనియర్ నాయకులు రాజేంద్ర బాబు, షణ్ముగం రెడ్డి, వెదురు కుప్పం యువజన నాయకు లు చందు, ప్రధాన కార్యదర్శి రాజు, జనసేన నాయకులు పరమెష్, చిరంజీవి, భాను ప్రకాష్, పాల్గొన్నారు.



## బేటి బచావో కార్యక్రమంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### - ఐసీడీ ఎస్ ప్రాజెక్టు సీడీపీవో కె.ఉమామహేశ్వరి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై ప్రతి విద్యార్థినికి అవగాహన తప్పనిసరిగా ఉండాలని సిడిపిఓ కె.ఉమామహేశ్వరి తెలియజేశారు. ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ నాయుడుపేట పరిధిలోని నాయుడుపేట పట్టణంలోని హైస్కూల్‌లో అంతతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలు భాగంగా బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు భాగస్వామ్యం చేస్తూ, హైస్కూల్లో బాలికలకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ కె. ఉమామహేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పై 8,9,10,విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం–2006, వివిధ హెల్ప్‌లైన్ నెంబర్లు 100, 1098 ,181, 1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా అన్ని అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ ఉమామహేశ్వరి బాలికలకు తెలిపారు. విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. విద్యార్థులచే బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలు చేసుకుంటే కలిగే నష్టాల గురించి వివరించారు.ఆడపిల్లలంతా చదువుకోవాలని ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.కె అమీషా బేగం, అంగన్వాడి కార్యకర్తలు మల్లీశ్వరి, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కూడలి వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

### - తరచూ జరిగే ప్రమాదాలను నివారించండి



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరులోని స్థానిక జాంద్ర వీధి సమీపంలో బై పాస్ రోడ్డు కలుస్తున్న నాలుగు రహదారులు కూడలి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు, రహదారి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు. గత రెండు మూడు నెలలుగా తరచూ ఈ మలుపుల వద్ద రోడ్డు ప్రమాదాలు జరగడంతో స్థానికంగా ఉండే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనికి తోడు రహదారి వైపు వెళుతున్న ఆటోలు ద్విచక్ర వాహనాలు రద్దీ పెరగడంతో ఈ ప్రమాదాలు నెలకొంటున్నాయని కావున మండల అధికారులు, పంచాయతీ అధికారులు స్పందించి ఈ నాలుగు రహదారులు కలిసే కూడలి వద్ద వాహనాల వేగ నియంత్రణకై స్పీడ్ బ్రేకర్లతోపాటు, రహదారి మలుపుల సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని పెనుమూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## 7న కాణిపాకం వరసిద్ధుని హుండీ లెక్కింపు

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి హుండీ కానుకలను ఈనెల 7 వతేది శుక్రవారం ఉదయం 7 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో లెక్కిస్తున్నట్లు ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈహుండీ లెక్కింపు కార్యక్రమానికి ఆలయ అధికార్లు, బ్యాంక్ అధికార్లు సకాలంలో పాల్గొనాలని ఆలయ ఈవో కోరారు.

## తిరుపతిలో బజాజ్ ఫిన్సర్వర్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) కార్యాచరణలో భాగంగా బజాజ్ ఫిన్‌సర్వ్ ఎంబీఏ విద్యార్థుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో కరకంబాడి రోడ్‌లోని ఎస్వి సి ఈ కళాశాలలు తమ విద్యార్థులను ఈ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రామ్‌లో భాగంగా స్పాన్సర్ చేయడానికి అంగీకరించాయి. సోమవారం ప్రారంభించబడిన ఈ ప్రోగ్రామ్ 96 గంటలపాటు, ప్రతి పనిదినం ఉదయం 11 గంటలు నుండి సాయంత్రం వరకు అమలు చేయబడుతుంది, తర్వాత విద్యార్థులకు హెచ్ ఆర్ వర్క్‌షాప్ సర్టిఫికేషన్ ఉంటుంది. బజాజ్ ఫిన్‌సర్వ్ ఈ ప్రోగ్రామ్‌కు ఫైనాన్సింగ్ చేస్తోంది, దీనిలో బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో పరిశ్రమ నిపుణులు విద్యార్థుల నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి కళాశాలకు వస్తారు. బజాజ్ ఫిన్‌సర్వ్ తమ సేవా భాగస్వామి వాల్‌చంద్ పీపుల్ ఫస్ట్, ముంబైతో కలిసి ఈ ప్రోగ్రామ్‌ను చేస్తోంది. వాల్‌చంద్ పీపుల్ ఫస్ట్ ప్రఖ్యాత శిక్షణా ప్రదాత, విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి వారి బృందంలో 150 కంటే ఎక్కువ సమర్థవంతమైన శిక్షకులను కలిగి ఉన్నారు. ఒప్పందంలో భాగంగా ఎస్ వి సి ఈ కళాశాలలు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాయి. ప్రోగ్రాం ఇన్‌చార్జి పి.రామకృష్ణ సమక్షంలో వాల్‌చంద్ పీపుల్స్ ప్రాజెక్ట్ హెడ్ శ్రీమతి రష్మీ మన్నుచాని ఆన్‌లైన్ మోడ్‌లో ఎస్‌విసిఇ కళాశాలల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, ఎంబిఎ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ నీరజా మేడమ్‌తో కలిసి ప్రారంభించారు.






## రొంపిచెర్లలో వినికిడి దినోత్సవ ర్యాలీ

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** వినికిడి దినోత్సవం సందర్భంగా రొంపిచెర్లలో డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆరోగ్య సిబ్బంది, ప్రజలతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మనస్తత్వాలు మార్చుకొని అందరూ చెవులు సంరక్షించుకోవాలి అన్నారు. అధిక శబ్దాలను వినడం వలన చెవుడు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇయర్ ఫోన్స్, సౌండ్ బాక్సులు ఎక్కువ శబ్దాలు వచ్చేలా పెట్టుకొని వాడడం చెవుడు వచ్చే ప్రమాదం ఉందన్నారు. చెవులు సక్రమంగా వినపడకపోతే క్రమం తప్పకుండా పరీక్షలు చేసుకోవాల్సి వస్తుందన్నారు. వినికిడి లోపం ఉన్న వారితో గౌరవంగా, మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని అన్నారు. అధిక శబ్దాలు వచ్చే ఫ్యాక్టరీలలో పనిచేసేవారు వినికిడి లోపాన్ని రానివ్వకుండా చేసుకునేందుకు ప్రవర్తనను మార్చుకోవాలన్నారు. క్రమం తప్పకుండా పరీక్షలు చేసుకొని వినికిడి యంత్రాలను వినియోగించుకోవాలన్నారు. చెవుల్లో ఎటువంటి ద్రవాలు, నూనెలు, పసురులు పోయరాదని అన్నారు. చెవులను శుభ్రపరుచుటకు బడ్స్, పదునైన వస్తువులు వాడరాదని తెలిపారు. డాక్టర్ అనుమతి లేనిదే ఎటువంటి మందులు వాడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, హెల్త్ సూపర్ వైజర్ పంకజ, ఎం ఎల్ హెచ్ పీ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధునికి రూ ఒక లక్ష విరాళం

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్‌కి 50,116, రూపాయలు, గోసంరక్షణ ట్రస్టు కు 50,116రూపాయలు మొత్తం 100,232 రూపాయలు ను చిత్తూరుకి చెందిన దీక్షిత్ అనుదీప్ ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, చేతులు మీదకు నగదు రూపంలో అందజేశారు. ఈ విరాళ ధాత కుఆలయ సంప్రదాయ ప్రకారం. స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

# చిత్తూరు నగరాభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వండి

## శాసనసభలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ స్థాయి నుండి కార్పొరేషన్ స్థాయికి పెరిగి పదిహేను సంవత్సరాలు గడుస్తున్న చిత్తూరు నగరాభివృద్ధి అనుకున్నంత స్థాయిలో జరగలేదని చిత్తూరు నగర సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రా ష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణను శాసనసభ వేదికగా కోరారు. సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడారు. గడిచిన ఐదేళ్లుగా వైకాపా ప్రభుత్వ పాలనలో చిత్తూరు నగరాభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్‌గా స్థాయి పెంచినా ఆ మేరకు మౌలిక వసతులు, సౌకర్యాలు పెరగలేదన్నారు. కార్యాలయంలో కార్పొరేషన్ స్థాయి ఉద్యోగుల నియామకానికి చర్యలు తీసుకోవాలన్నారు. నగరపాలక పరిధిలో వందేళ్లు దాటిన.. బ్రిటిష్ కాలంలో నిర్మించిన రెండు బ్రిడ్జిలు ఉన్నాయని.. వీటి స్థానంలో కొత్త వాటిని నిర్మించాలని కోరారు. నగరపాలక పరిధిలో నీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్ వ్యవస్థ మెరుగుపరిచే దిశగా మంత్రి ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని కోరారు. నగర సమగ్ర అభివృద్ధి కోసం ఇప్పటికే ప్రతిపాదనలు అందించడం జరిగిందని, నిధులు మంజూరు చేయాలన్నారు.

# వేడుకగా కేడిగ వాహన సేవ




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీకాళ హస్తీశ్వర స్వామి. అమ్మవార్ల కేడిగ వాహన సేవను వేడుకగా నిర్వహించా రు. దేవరాత్రిని పురస్కరించుకొని సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల వాహన సేవను వేడుకగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి ధ్వజావరోహణం

శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తీర్థ వారి ధ్వజవరోహణం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ ఘట్టాన్ని పురస్కరించుకొని యాగకలశాలను ఆలయంలో ఊరేగింపుగా తీసుకు వచ్చారు. పవిత్ర జలాలతో మూలమూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ధ్వజా వారోహణ కార్యక్రమంను నిర్వహించారు. ఉత్సవాలకు శ్రీకారం చుడుతూ ధ్వజారోహణం చేసినప్పటి కొడిని అవరోహణం చేశారు. కార్యక్రమంలో ఈఓ బాపిరెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# తుర్లపల్లి పాఠశాల మూసి వేత... నగిరేపల్లిలో ముగ్గురు విద్యార్థులే



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నా ప్రభుత్వం ఆశయాలకు తూట్లు పొడుస్తూ పెద్దపంజాణి మండలంలో ముగ్గురు విద్యార్థులతో ఒక పాఠశాల కొనసాగిస్తుండగా ఇంకొక పాఠశాల పూర్తిగా మూసి వేసిన ఉదంతమిది. పెద్దపంజాణి మండలం నగిరేపల్లి పాఠశాల కేవలం ముగ్గురు విద్యార్థులతో కొనసాగుతోంది. కాగా పెద్దపంజాణి మండలం తుర్లపల్లి గ్రామంలోని పాఠశాల పూర్తిగా ఎత్తివేసి అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులని డిప్యూటేషన్‌పై వేరే పాఠశాలకు బదిలీ చేశారు. పాఠశాలలు బాగుపడాలంటే స్థానికంగా ఉన్న అధికారులు స్థానికంగా ఉన్న ఉపాధ్యాయులతో సమన్వయంగా వ్యవహరించి గ్రామాలలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా విద్యార్థులను చేర్పించే విధంగా సరైన అవగాహన కల్పించాల్సి ఉంది. కానీ మండలంలో విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయుల మధ్య సఖ్యత లేకపోవడంతో ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులు తరలి వెళ్లి పలు పాఠశాలలు మూసివేత దిశగా పయనిస్తున్నాయి.



# వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల వసంతోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

పాలు, పెరుగు. తేనె చందనంతో అబిషేకం చేశారు. అనంతరం స్వామి అమ్మవారిని పూలమాలలతో అలంకరించి హారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి. సేవా కమిటీ సభ్యులు రంగినేని చెంచయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మణులు. ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.







# వీకెఆర్‌వై కాలనీలో యధేచ్ఛగా అక్రమకట్టడాలు

**చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**

**విద్యుత్ స్థంబాలను సైతం తొలగిస్తున్న వైనం**

**ప్రభుత్వ యంత్రాంగం మౌనం వెనుక ఆంతర్యమేమిటి**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ప్రముఖ ప్రపంచశ్రేణి వాణిజ్య పారిశ్రామిక నగరం శ్రీసిటీ ఏపిఐఐసి పరిశ్రమల పరిసర ప్రాంతాల్లో భూకబ్జాలు అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అక్రమ నిర్మాణాలపై స్పందించిన దాఖలాలు కనపడటం లేదు. పేరుమోసిన కొందరు పెద్ద మనుషుల ముసుగులో భూకబ్జాలకు, నిబంధనలను అతిక్రమించి కట్టడాలు జరుపుతున్నా, అధికారుల్లో చలనంలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు వాపోతున్నారు.వికేఆర్ వై కాలనీ శ్రీసిటీ పారిశ్రామిక నగరానికి ఏపిఐఐసి పరిశ్రమలకు కూతవేటు దూరంలో ఉండటంతో ఇక్కడ భూములకు గిరాకీ పెరిగింది.ఇదే అదనుగా భావించిన కొందరు ఇక్కడ అనధికారికంగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు, ఇప్పటికి అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. విద్యుత్ స్థంబాలను సైతం తొలగించి మరీ, నిర్మాణాలు సాగిస్తున్నారంటే ప్రభుత్వ యంత్రాంగం పూర్తి నిద్రావస్థలోకి జారుకున్నదనే చెప్పవచ్చు. ఓ ఎంపిటిసీ ఇక్కడి అవినీతి కార్యకాలాపాలలో కీలక పాత్ర పోషిస్తూ,భారీ మొత్తాల్లో అధికారులకు నగదు బదిలీలు జరిగాయని గ్రామస్తులు చెప్పుకొచ్చారు.అందువల్లనే అధికార యంత్రాంగం మౌనం వహిస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపి, పారిశ్రామిక నగర పరిసరాల్లో భూకబ్జాలకు,అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపు ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పద్దు

**నగరి, మేజర్ న్యూస్:** మున్సిపల్ డిపార్ట్మెంట్లో పనిచేయు శానిటేషన్ కార్మికులు మరణించిన కార్మికులకు వాళ్ళ కుటుంబాలను ఆదుకోవాలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రామచంద్రయ్య ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటీయుసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు డిమాండ్. మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు, పనుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలిని ప్రైవేట్ కంపెనీ/ఏజన్సీలకు అప్పజెప్పొద్దని కోరుతూ ఈరోజు చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రామచంద్రయ్య ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం జరపాలని రాష్ట్రపతి పిలుపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా కలెక్టర్ కార్యాలయం దగ్గర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడతూ గత ప్రభుత్వం ఆప్కాస్ను రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులందరినీ ఆప్కాస్ లో చేర్చడం జరిగింది. కానీ ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం ఆప్కాసన రద్దు చేస్తామని ప్రకటించడం జరిగింది. ఆప్కాసుని రద్దు చేసి కూటమి ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలకు మున్సిపల్ కార్మికులను బదలాయించడాని మానుకోవాలని కోరుతూ కోరుతూ ఆప్కాస్ ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అర్హులైన సీనియారిటీ కలిగి ఉన్న అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఈఎస్ఐ డబ్బులు వసూలు చేసినప్పటికీ కొన్ని మున్సిపాలిటీల్లో ఈఎస్ఐ కార్డు ఇవ్వలేదు. కార్మికులకు ఉచిత వైద్యము చేసుకునే విధంగా వెంటనే ఈఎస్ఐ కార్డులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కార్మికుల సాంఘిక సంక్షేమ దృష్ట్యా వెంటనే పిఎఫ్ ఈఎస్ఐ పెండింగ్ లో ఉన్న బకాయిలను చెల్లించి కార్మికుల బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుకై గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచివ్వాలని డిమాండ్ చేశారు జనాభా ప్రాతిపదికన శానిటేషన్ కార్మికుల సంఖ్యను పెంచాలని , మున్సిపల్ కార్మికులకు పని భారం తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం పైన ఉన్నది. రెగ్యులర్ ఉద్యోగ, కార్మికుల వలె ఔట్ సోర్సింగ్ ఉద్యోగ,కార్మికుల రిటర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలిని కోరారు . పై సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రామచంద్రయ్య ఏఐటీయుసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర నాయకులు గోపీనాథ్ మనీ రమాదేవి లతా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చిరంజీవి వినాయక శేఖర్ నాగరాజు జిల్లాలోని మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పదవ తరగతి పరీక్షలు నిజాయితీగా నిర్వహిద్దాం

**– కడప ఆర్జెడి శామ్యూల్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతిలోని కశ్యప ఆడిటోరియం లో జిల్లా పదవ తరగతి చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంట్ ఆఫీసర్ల సమావేశం సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కడప ఆర్జెడి కే. శామ్యూల్ మాట్లాడుతూ మార్చి 17న ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలను పూర్తి నిష్పక్షపాతంగా, కాపీయింగ్ కు ఎలాంటి అవకాశం లేకుండా నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రధానమైన సూచనలు:

1. పరీక్షల నిర్వహణ

చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేయాలి.

164 పరీక్షా కేంద్రాల్లో రెగ్యులర్ మరియు ఓపెన్ స్కూల్ పరీక్షలు జరుగుతాయి.

మొత్తం 28,656 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

2. పరీక్షా పత్రాల రహదారి %డ% భద్రత

మార్చి 5, 6 తేదీల్లో సెట్–1, సెట్–2 ప్రశ్నపత్రాలు జిల్లాకు చేరుకుంటాయి.

మార్చి 6 %డ% 7 తేదీల్లో ప్రశ్నపత్రాలను పోలీస్ సెంటర్లకు పంపిణీ చేస్తారు.

3. హాల్ టికెట్లు

గవర్నమెంట్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గురుస్వామి ప్రకటన ప్రకారం సోమవారం నుంచే హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని విద్యార్థులు తమ వ్యక్తిగత హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోగలరు. ప్రధానోపాధ్యాయులు తమ స్కూల్కు సంబంధించిన అన్ని హాల్ టికెట్లు లాగిన్ ద్వారా పొందవచ్చని

4. పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు

చీఫ్ సూపర్డెంట్లు మరియు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను సందర్శించి మౌలిక సదుపాయాలను పరిశీలించాలి.లోపాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు

**అధికారుల సూచనలు:**

జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్: “సీ గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి.” డీసీబీ సెక్రటరీ %డ% మండల విద్యాశాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ నిర్ణయాలు అమలు చేయడం ద్వారా పదవ తరగతి పరీక్షలు పరీక్షా నిబంధనలకు అనుగుణంగా, నిష్పక్షపాతంగా, కాపీయింగ్ లేకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# రంగంపేట పరిసర ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలనలో భాగంగా జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్. ఆదేశాల మేరకు సోమవారం రంగంపేట పరిసర ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసి, తనిఖీ అవగాహన కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల భవిష్యత్ తోపాటు భద్రత దృష్ట్యా పీ.జీ. ప్రైవేటు హాస్టల్ నందు తనిఖీలు నిర్వహించిచారు.సైబర్ క్రైమ్ నార్కో ట్రిక్స్ గంజాయి పై సుబ్బరాయుడు సి.ఐ. అవగాహన కార్యక్రమం ఎర్పాటు చేశారు రంగంపేట లోని ప్రతి హాస్టల్లో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు బ్యాకప్ 30 రోజు ఉండాలని సూచించడం జరిగింది ,రంగంపేట పరిసర ప్రాంతాలలో పి.జి హాస్టల్ యాజమాన్యల తోపాటు మత్తు పదార్థాలపై విద్యార్దులకు అవగాహన నిర్వహించారు. గంజాయి సేవించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అయిపోతుందని, దానివల్ల జరిగే నష్టాలు అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు , దీనితో పాటు విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలు గురించి నార్కో ట్రిక్స్ డ్రగ్స్ గురించి, వాటి వల్ల జరిగే నష్టాలు గురించి తెలపడం అయింది. రంగంపేట పరిసర ప్రాంతాలులో గల గంజాయి స్పాట్లను కూడా గుర్తించి వాటిని ద్వంసం చేశారు అంతే కాకుండా ఈ ప్రదేశాలలో గంజాయి సేవించిన, లేదా ఇతరేతర కార్యక్రమాలు చేపట్టిన అలాంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ,యాజమాన్యం కు మీకు ఏదైనా సమాచారం ఉంటే పోలీసు వారికి వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నార్కోడ్ ట్రిక్స్ డ్రగ్ సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్1972 కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలిపారు ,గంజాయి పై ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీస్ వారికి డయల్ 100/112/8099999977 సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీజీ హాస్టల్లో యాజమాన్యం ఆటో డ్రైవర్లు ఎస్టిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత సంఘల నాయకులను దూషించడం సరికాదు

**తిరుపతి రూరల్, మేజర్న్యూస్:** అర్హత ఉన్న దళిత మహిళ ఉద్యోగికి పదోన్నతి కల్పించాలని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య ని ప్రజా సంఘాల నాయకులు కోరగా అందుకు కమిషనర్ స్పందించక పోగా దళితుల నాయకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆమెపై తీరుపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతమాకుల పుణ్యమూర్తి డిమాండ్ చేశారు.సోమవారం తిరుపతి ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థలో జనన మరణ విభాగంలో పనిచేస్తున్న కల్లూరు లక్ష్మీదేవికి మూడు సంవత్సరాలు గడిచిన పదోన్నతి ఇవ్వలేదని దళిత సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మౌర్య ను కలసి వివరించడం జరిగిందన్నారు. అయితే కమిషనర్ ను కలిసి అడగగా ఆమె స్పందించకపోగా చులకన చేసి మాట్లాడటం బయట వెళ్లండి అంటూ కోపం చేసుకోవడం తగదన్నారు. పదోన్నతి కల్పించాల్సిన కమిషనర్ ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు పై సాకులు చెప్పడం మంచిది కాదన్నారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, రెడ్డప్ప, పున్నాగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# రాయలసీమ మాల సింహ గర్జనను విజయవంతం చేయండి

**బంగారుపాలెం, మేజర్ న్యూస్:** బంగారుపాలెంలోని జంబువారిపల్లి పంచాయతీలో రాయలసీమ మాలల సింహగర్జన ను విజయవంతం చేయండి అని ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్ ను వ్యతిరేకిస్తూ రాయలసీమ మాలల జేఏసీ కార్యదర్శి పూతలపట్టు ప్రభాకర్ పిలుపునిచ్చారు. మార్చ్ 23వ తేదీన తిరుపతిలో జరగబోయే రాయలసీమ మాలల సింహగర్జనకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ మాలల జేఏసీ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ 2024 లో ఆగస్టు 1వ తేదీన గౌరవ సుప్రీంకోర్టు జస్టిస్ చంద్ర చూడ్ ఏడు మంది న్యాయమూర్తులతో ఇచ్చిన తీర్పు అనేకన్నా సలహాలు సూచనలు రాజ్యాంగ వ్యతిరేకం భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 341 విరుద్ధం ఇది మోడీ ప్రభావిత తీర్పు అంతేగాని రాజ్యాంగపరంగా ఇచ్చిన తీర్పు కాదు 2004లో గౌర సుప్రీంకోర్టు 5 మంది న్యాయమూర్తులతో ఈ చెన్నయ్య వర్సెస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కేసులో రాజ్యాంగ మూలాల్లోకి వెళ్లి ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని చేయాలంటే పార్లమెంటులో 341 అధికరణను సవరించాలని తెలిపారు. ఈ తీర్పు మేరకు పంజాబ్ ,హర్యానా, తమిళనాడులో వర్గీకరణ కొట్టివేయడం జరిగింది. కానీ పంజాబ్ వర్సెస్ తీర్పును ఆరు మంది జడ్జిలు వారి తీర్పు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నది. కానీ ఏడవ న్యాయమూర్తి బేల త్రివేది రాజ్యాంగపరంగా 6 మంది నిర్ణయాలు 341 ఆర్టికల్ కు విరుద్ధమని తెలిపారు. రాయలసీమ మాలల జేఏసీ ప్రధాన కార్యదర్శి పూతలపట్టు ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మేము పూర్తి వ్యతిరేకమని తెలిపారు. బాలలపై కేంద్రం



ఇటు రాష్ట్రాలు కక్ష కట్టాయి ఒక కులానికి కొమ్ము కాస్తున్నాయి. ఈ సమయంలో మాలల సంఘటిత శక్తిని చుడాల్సిన అవసరం ఎంతైనా ఉంది మాలలు ప్రజాస్వామ్య వాదులని అంబేద్కర్ వారసులని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందులో భాగంగా 23. 3. 25 ఆదివారం నాడు తిరుపతి పట్టణంలోని నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్స్ నందు మాలల సింహగర్జనకు రావాలని గ్రామస్తులను కోరారు. ఆర్టీసీ బాబు మాట్లాడుతూ జంబు వారి పల్లి లోని దళితవాడలో తిరుపతిలో జరగబోయే మాలన సింహగర్జనకు మా గ్రామం నుంచి 100 మంది తో వస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాటమై రవి, సోము, చిన్న, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

# కరెంట్ పోల్స్ ఇచ్చారు వైర్లు మరిచారు

**టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి**

పుంగనూరు మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు మాధవ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మండలంలోని గ్రామాల్లోరైతులకు వ్యవసాయ బోర్ల వద్దకు కరెంటు పోల్స్ ఇచ్చారు వైర్లు మరిచారన్నారు. ఆయన మాట్లాడుతూ రూరల్ మండలంలోని గ్రామాల్లోని రైతులు పొలాల వద్ద ట్రాన్స్ఫార్మర్ లేక కొంతమంది పోల్ మాన్లు ఉన్న కరెంటు వైర్ లేక మరి కొంతమంది ఈ సీజన్లో టమోటా పంటను చేసుకోలేకపోతున్నామని గ్రామాల్లో రైతులు తమ దృష్టికి పదేపదే తీసుకొస్తున్నారు అన్నారు. ఈ విషయమై ఏడి తో ఇప్పటికే పలుమార్లు మాట్లాడాను అని రైతుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నా అన్నారు ఈ మధ్యనే కొంతమంది రైతులకు ట్రాన్స్ఫార్మర్లు ఇచ్చారని మిగిలిన వారికి కూడా త్వరలోనే అందిస్తారని ఆయన అన్నారు.

**కరెంట్ ఏడిని వివరణ కోరగా:** మండలంలో వ్యవసాయ



ట్రాన్స్ఫార్మర్స్ , కండక్టర్స్ , వైర్లు గత ఒకటన్నర సంవత్సరము నుండి కొరతగా ఉన్నాయని ప్రస్తుతం ఈ మధ్యకాలంలో ట్రాన్స్ఫార్మర్లు ఒక్కో విద్యుత్ కార్యాలయానికి10వచ్చాయని తమ పరిధిలోని ఐదు విద్యుత్ కార్యాలయానిసుమారుగా 50 ట్రాన్స్ఫార్మర్స్ అందుబాటులోకి వచ్చాయని వాటిని సీరియల్ ప్రకారం రైతులకు ఇస్తున్నామన్నారు వైర్లు కూడా అందుబాటులోకి త్వరలోనే వస్తున్నాయని వాటిని కూడా సీరియల్ ప్రకారంగా రైతులకుఅందిస్తామన్నారు.